

కొండాపూర్ : గంగారంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో రవీందర్‌రెడ్డి


బొల్లారం మున్సిపాలిటీలో దరఖాస్తులు స్వీకరిస్తున్న చైర్‌పర్సన్ రోజా బాల్ రెడ్డి

# ‘ప్రజాపాలన’ దరఖాస్తుల స్వీకరణ


రామచంద్రాపురం: ఉస్మాన్‌నగర్‌లో దరఖాస్తులు తీసుకుంటున్న చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి

ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతున్నది. బుధవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని 6, 17, 22 వార్డుల్లో ఏర్పాటు చేసిన ‘ప్రజా పాలన’ను చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 11,12, 13 వార్డులో నిర్వహించిన ‘ప్రజాపాలన’లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

**-సంగారెడ్డి నెట్‌వర్క్, జనవరి 3**


అమీన్‌పూర్ :ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

# మంత్రిని కలిసిన కళాశాల సిబ్బంది


అందోల్ : మంత్రితో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

అందోల్, జనవరి 3: జోగిపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బం ది బుధవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర రాజనర్సింహను కలిశారు. కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై చర్చించినట్లు ప్రిన్సిపాల్ రజిత తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ కట్టడాల కూల్చివేత

గుమ్మడిదల/జిన్నారం, జనవరి 3 : ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇండ్ల నిర్మాణం చేయడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు స్పందించి ఆ కట్టడాలను కూల్చివేయించారు. బుధవారం మండలంలోని ఖాజిపల్లిలో 181 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలో ఓ పార్టీకి చెందిన నాయకుడు అక్రమంగా ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని ఆ గ్రామానికి చెందిన పలువురు రెవెన్యూశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. కొంత కాలంగా ఈ ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ కట్టడాలను పలు మార్లు గిర్దావరి జయప్రకాశ్ నారాయణ కూల్చివేయించారు. కొత్తగా తిరిగి అక్రమ నిర్మాణాలను చేస్తున్నారని తహసీల్దార్‌కు ఖాజిపల్లి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జిల్లా అభివృద్ధికి సమష్టిగా పనిచేద్దాం : కలెక్టర్

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 3 : జిల్లా అభివృద్ధికి అధికార యంత్రాంగం సమష్టిగా పని చేయాలని కలెక్టర్ శరత్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా అధికారులు బుధవారం కలెక్టర్ శరత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు సురేశ్ మోహన్, శ్రీనివాసరావు, ఎల్లయ్య, మోహన్‌రెడ్డి, సంధ్యారాణి, ఫిరంగి, సతీశ్ కుమార్, బలరాం, తుమ్మ ప్రసాద్, నరసింహారావు, వసం త కుమారి, గీత, విజయల క్ష్మి, సుగుణబాయ్, డీఎల్పీవో సతీశ్ రెడ్డి ఉన్నారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా అధికారులు

# సంగారెడ్డి కోర్టుకు సైబర్ నేరస్తుడు..

సంగారెడ్డి జనవరి 3: సైబర్ నేరాలకు పాల్పడుతున్న జితేందర్‌సింగ్‌ను సంగారెడ్డి జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం సంగారెడ్డిలోని న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. బెంగళూరుకు చెందిన జితేందర్‌సింగ్ దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయకులను మోసం చేస్తున్నాడు. జితేందర్‌సింగ్‌పై దేశవ్యాప్తంగా 277 సైబర్ క్రైమ్ కేసులు ఉన్నాయి. ఆన్‌లైన్ గేమ్స్, లోన్స్, జాబ్స్ పేరిట జితేందర్‌సింగ్ సైబర్ మోసాలకు పాల్పడుతున్నాడు. 60 ఫోన్ నెంబర్లు, 63 ఐఎంఈఐ నెంబర్లు, 13 బ్యాంకు ఖాతాలను వినియోగిస్తూ జితేందర్‌సింగ్ సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. జితేందర్‌సింగ్‌పై తెలంగాణలోని వేర్వేరు ప్రాంతాల్లో 84 సైబర్ క్రైమ్ కేసులు ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో ఐదు కేసులు ఉన్నాయి. ఇటీవల గుమ్మడిదల పోలీస్‌స్టేషన్‌లో జితేందర్‌సింగ్‌పై సైబర్‌క్రైమ్ కేసు నమోదైంది. జితేందర్‌సింగ్ గుమ్మడిదలకు చెందిన ఓ యువకుడికి అమెజాన్ సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తానని ఆన్‌లైన్‌లో పెద్దమొత్తంలో డబ్బులు తీసుకుని మోసం చేశాడు.

ఈ కేసులో సైబర్ క్రైమ్ పోలీసులు జితేందర్ సింగ్ కోసం వెతుకుతున్నారు. అయితే జితేందర్‌సింగ్‌ను హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సంగారెడ్డి జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. చర్లపల్లి జైలులో రిమాండ్‌లో ఉన్న జితేందర్‌సింగ్‌ను జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు పీటీ వారెంట్‌పై తీసుకొచ్చి సంగారెడ్డిలోని న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు.


జిన్నారం: మాధవరంలో సావిత్రిబాయిపూలే జయంతిలో పాల్గొన్న ఎంపీపీ రవీందర్‌గౌడ్


జహీరాబాద్ క్యాంపు కార్యాలయంలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


यूको बैंक (भारत सरकार का उपक्रम) యూకో బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)

కూకట్‌పల్లి శాఖ (1906), MIG # 298, రోడ్ నం.4,KPHB కాలనీ, హైదరాబాద్ - 500072.

టెలిఫోన్ : 040-23055842/ 23057842, మొబైల్ నం. 7815894995

**సవరణ**

రుణగ్రహీత(లు): M/s. ప్రసాద్ మోటార్స్, ప్రొప్రైటర్ & హామీదారు: శ్రీ మెండు ప్రసాదరావుకు సంబంధించి, 31.12.2023న ఈ వార్తా పత్రికలో ప్రచురించబడిన ‘ఇ-వేలం అమ్మకం ప్రకటన’ ప్రచురణకు అనుగుణంగా ఇది ఇవ్వబడినది. ఈ ప్రకటనలో, ‘‘వేలం తేది & సమయం: 26.01.2024న మ. 1.00 గం. నుండి సా. 5.00 గం. మధ్య’’ కు బదులుగా **‘‘వేలం తేది & సమయం: 29.01.2024న మ. 1.00 గం. నుండి సా. 5.00 గం. మధ్య అని చదువుకోగలరు’’** మరియు ‘‘బయానా (EMD) దాఖలుకు ఆఖరి తేది 25.01.2024న సా. 4.00 గం.వరకు’’ బదులుగా **‘‘బయానా (EMD) దాఖలుకు ఆఖరి తేది 28.01.2024న సా. 4.00 గం.వరకు అని చదువుకోగలరు’’**. ఇతర వివరాలన్ని యధాతథం.

తేది: 04.01.2024, ప్రదేశం : హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్


# సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

సావిత్రిబాయిపూలే జయంతిని బుధవారం ప్రజాప్రతిధులు, విద్యార్థులు, నేతలు సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా నిర్వహించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. జహీరాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు నివాళులర్పించారు. నేరడిగుంటలో బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి పాఠశాల విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

**-సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, జనవరి 3**

# మాజీ మంత్రికి శుభాకాంక్షలు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**-అందోల్, జనవరి 3**





సంగారెడ్డి పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను టీఎన్జీవోస్ సంఘం నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చింతాను సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ జావిద్ అలీ, కార్యదర్శి రవి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

**-సంగారెడ్డి అర్బన్, జనవరి 3**

# ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

సదాశివపేట, జనవరి 3 : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాలపాడ్ గ్రామంలో వీర హనుమాన్ మందిర శిఖర ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

**ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ‘చింతా’**

సంగారెడ్డి/కంది, జనవరి 3 : ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌తో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఐఐటీ హైదరాబాద్‌లో సౌకర్యాలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదనపు తరగతులు, నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించి,ఈ విషయమై అసెంబ్లీలో మాట్లాడుతానని తెలిపారు. సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, ప్రభాకర్, కృష్ణగౌడ్, మోహన్‌రెడ్డి ఉన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి


క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, జనవరి 3: విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానాని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తెలిపారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విశ్రాంతి ఉద్యోగుల నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్దన్, రాజేందర్‌రావు, రమేశ్‌బాబు, బస్వరాజు, నారాయణ రెడ్డి, మల్లేశం, మహబూబ్ గౌరి, సామేల్, చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.


# వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

గుమ్మడిదల, జనవరి 3 : మండలకేంద్రంలో హనుమాన్, విష్ణుమూర్తి, గణేశ్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను వేదపండితులు కనులపండువగా నిర్వహించారు. గుమ్మడిదలలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో బుధవారం ఆలయకమిటీ అధ్యక్షుడు పడమటి లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు, పంచాయతీ పాలకుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించారు. గణపతిపూజ, హోమాన్ని వేదపండితులు కిరణ్‌కుమార్‌శర్మ బృందం నిర్వహించారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా..

**మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి**

నారాయణఖేడ్, జనవరి 3: ప్రజలకు అందుబాటులో ఉండి వారిని ఆదుకుంటానని మాజీ ఎమ్మె ల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట్‌కు చెందిన మన్యమ్మ, ప్రేమ్‌కుమార్‌కు రూ.1.50 లక్షల చొప్పున మంజూరైన ఎల్‌వోసీలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యకర్తలు, ప్రజలు అధైర్యపడాల్సిన అవసరం లేదని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.


ఎల్ వోసీ పత్రాన్ని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే